లక్పతినాయక్ మెమోరియల్ ట్రస్ట్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

విద్యాభివృద్ధికి లక్పతినాయక్ సేవలు మరువలేనివి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, జనవరి 11 : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి లక్పతినాయక్ చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. లక్పతినాయక్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన మెమోరియల్ ట్రస్ట్‌ను గురువారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, నిరుపేద విద్యార్థుల విద్య నైపుణ్యాలను పెంపొందించడానికి ట్రస్ట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మిర్యాలగూడ, త్రిపురారం మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించి ట్రస్ట్ ద్వారా ప్రోత్సాహకాలను అందిస్తామని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్, ట్రస్ట్ చైర్మన్ పానుగోతు గోపీనాథ్, సభ్యులు డాకూనాయక్, అజయ్, జీవన్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల, జనవరి 11 : మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 73 మంది లబ్ధిదారులకు గురువారం ఆయన చిట్యాలలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం కట్టుబడి ఎన్నికల హామీలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నదని వివరించారు. ప్రజలకు తాగునీరందించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నాకు నేరుగా తెలుపాలని సూచించారు.

నీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందని మండల సర్వసభ్య సమావేశంలో ఈ అంశంపై ప్రత్యేక చర్చ జరిగిందని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ సుంకరి ధనమ్మ, తాసీల్దార్ దశరథ, సర్పంచులు అంతటి వెంకటేశం, జనగాం రవీందర్, కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, రత్నం పుష్ప, మేడి లింగమ్మ, ఎంపీటీసీలు సత్తయ్య, కౌన్సిలర్లు జడల పూలమ్మ, కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, పోకల దేవదాసు, జిట్ట చంద్రకాంత్, బట్టు అయిలేశ్ పాల్గొన్నారు.

పెంచికల్‌పహాడ్‌లోని ఔట్‌డోర్ స్టేడియం పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

స్టేడియం పనులు త్వరగా పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే బాలూనాయక్

దేవరకొండరూరల్, జనవరి11: పట్టణ పరిధిలోని పెంచికల్ పహాడ్‌లో చేపడుతున్న అవుట్ డోర్ స్టేడియం పనులను త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ అధికారులను ఆదేశించారు. స్టేడియం పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేడియం పనులు నాణ్యతతో చేపట్టాలన్నారు. స్టేడియం పూర్తయితే గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ జాన్‌యాదవ్, పంచాయతీరాజ్ డీఈ లింగారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి

నల్లగొండలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి

నీలగిరి, జనవరి 11: రక్తదానం ప్రాణదానంతో సమానమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి అన్నారు. నీలగిరి ఐఎంఏ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డాక్టర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోగులకు అత్యవసర సమయాల్లో రక్తం అందక అనేక మంది మృతి చెందుతున్నారన్నారు. ఈ శిబిరంలో 54 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్ యూనియన్ ఆధ్వర్యంలో డాక్టర్ అనితరాణి, ఐఎంఏ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లారావు, కార్యదర్శి రమేశ్, కోశాధికారి ప్రవీణ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు గోలి అమరేందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎంవీఎస్ మూర్తి, డాక్టర్లు విశ్వజ్యోతి, విజయ్, సుబ్బారావు, ప్రశాంత్‌రెడ్డి, శ్రవణ్, లెనిన్, పుష్పాడానియల్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు గుండెబోయిన లింగయ్య, రెడ్‌క్రాస్ మేనేజింగ్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు వైద్య, రక్తదాన శిబిరం

పెద్దఅడిశర్లపల్లి, జనవరి 11 : వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో సూర్య, నిమ్స్ ఆస్పత్రుల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం, రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సూర్య ఆస్పత్రి డైరెక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని, రక్తదానంలో పాల్గొనాలని కోరారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

నిడమనూరు/మాడ్గులపల్లి, జనవరి 11: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రజిని, రాజరాజేశ్వరి పిలుపునిచ్చారు. గురువారం మాడ్గులపల్లి మండలంలోని పాములపాడు జడ్పీహెచ్ఎస్, నిడమనూరు మండలం ముకుందాపురం జడ్పీఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నంద్యాల లక్ష్మారెడ్డి, వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శివన్నగూడెం నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి

- బీజేపీ యాద్రాది జిల్లాఅధ్యక్షుడు శ్యాంసుందర్‌రావు

మర్రిగూడ,డిసెంబర్ 11 : శివన్నగూడెం రిజర్వాయర్ పరిధిలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు పునరావాస చర్యలు చేపట్టాలని బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్ రావు అన్నారు. గురువారం ఆయన బీజేపీ శ్రేణులతో కలిసి ప్రాజెక్టు పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్లన్నసాగర్ ప్రాజెక్టు తరహాలో ముంపు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు పనులు జరుతున్నందున వీలైనంత త్వరగా రిజర్వాయర్ నిర్మాణాన్ని పూర్తి చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటు కోవాల న్నారు. కార్యక్రమంలో యాస అమరేందర్ రెడ్డి,పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్, సబితాయాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

తిరుమలగిరి(సాగర్), జనవరి 11: దత్తాత్రేయ యువజన సంఘం ఆధ్వర్యంలో మండలంలోని సపావత్‌తండాలో గురువారం నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ఎస్ఐ సురేశ్‌కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ హరిమునినాయక్, ఉప సర్పంచ్ బిక్కునాయక్, బీమానాయక్, హచ్చునాయక్, స్వామినాయక్, ముని, బాలు, జవహర్, హరి, నాగు, రంగా, నవీన్ పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :సీఐ

చిట్యాల, జనవరి 11 : సంక్రాంతి సమయంలో ఊరికి వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని సీఐ మహేశ్ అన్నారు. గురువారం ఆయన ఎస్ఐ రవితో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఊర్లకు వెళ్లే వారు పోలీస్‌స్టేషన్‌లో తెలియజేస్తే నిఘా ఏర్పాటు చేస్తామని, అలాగే పక్కింటి వారికి కూడ సమాచారం ఇవ్వాలని తెలిపారు.విలువైన వస్తువులు ఇళ్లలో ఉంచకూడదని, ఇంటికి తాళం వేసిన తర్వాత అది కనిపించకుండా కర్టెన్‌లను వేయాలని సూచించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

వాడివేడిగా మునుగోడు మండల సమావేశం

మునుగోడు : మాట్లాడుతున్న ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్

మునుగోడు, జనవరి 11 : మునుగోడు ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఎంపీపీ కర్నాటిస్వామియాదవ్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం వాడివేడిగా జరిగింది. గతంలో సభ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను సైతం అధికారులు పరిష్కరించకపోవడంతో ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా పాఠశాలలో ఉపా ధ్యాయులు సమయ పాలన పాటించడం లేదని సర్పంచులు, ఎంపీటీసీలు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. బెల్టుషాపుల మూసివేయడంలో ఎక్సైజ్ అధికారులు ఉదాసీనంగా వ్యవహరించరాదని సూచించారు. రైతులు పండించిన పంటలకు అమ్ముకోవడానికి మండల కేంద్రంలో కమీషన్ మార్కెట్ ఏర్పాటు చేయాలని వ్యవసాయధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, జడ్పీటీసీ నారబోయిన స్వరూపరాణి మాట్లాడుతూ అధికారులు విధుల పట్ల అలసత్వం వహించొద్దని, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీ రాంపర్తి భాస్కర్‌గౌడ్, డీటీ నరేశ్, సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

వైభవంగా కూడారై ఉత్సవం

దామరచర్ల : ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

దామరచర్ల, జనవరి 11: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని కోదండరామాలయంలో కూడారై ఉత్సవాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పవన్‌కుమారాచార్యులు, నిఖిల్ స్వామివారికి సుప్రభాత సేవ, తిరుప్పావై పారాయణం అనం తరం 108 గంగాళాల్లో పాయసంతో ఆరగింపు నిర్వహించారు. అనంతరం భక్తులకు పంపిణీ చేశారు.

సీతారామచంద్ర ఆలయంలో..

శాలిగౌరారం : సీతారామాలయంలో ..

శాలిగౌరారం : శాలిగౌరారంలోని సీతారామచంద్ర ఆలయంలో గురువారం కూడారై ఉత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం గోదాదేవి అమ్మవారికి పాయసం నివేదన చేశారు. కార్యక్రమంలో గోదల ప్రశాంతి, వెంకట్‌రెడ్డి, గోదాదేవి విగ్రహ ప్రతిష్ఠ దాత చామల వాణీవెంకటరమణారెడ్డి, ఆలయ ధర్మకర్తలు శేషం నర్సింహాచార్యులు, జగన్ మోహనాచార్యులు, భక్తులు దునక వెంకన్న, వాడపల్లి జగన్, రంగు భిక్షం పాల్గొన్నారు.

హాలియా వేంకటేశ్వర స్వామి ఆలయంలో ..

హాలియా : స్థానిక వేంకటేశ్వర ఆలయంలో గురువారం కూడారై ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం మూలమంత్ర హోమం, పూర్ణాహూతి చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు గోవర్ధనారాఘువాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సైన్స్‌ఫేయిర్

నల్లగొండ లిటిల్‌ఫ్లవర్ స్కూల్‌లో ఎగ్జిబిట్స్‌తో విద్యార్థినులు

నేరేడుగొమ్ము(చందంపేట), జనవరి 11 : నేరేడుగొమ్ము మోడల్ పాఠశాలలో గురువారం నిర్వహించిన సైన్స్‌ఫెయిర్‌ను చిత్రియాల ఎంఈఓ సామ్యానాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ అంశాలకు సంబంధించి ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బాలూనాయక్, ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మి, వైస్ ఎంపీపీ ముత్యాలమ్మ, పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి, ప్రిన్సిపాల్ సుజాత, ఎస్ఐ రాజు, గిరియాదయ్య, మల్లేశం, నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- మిర్యాలగూడ రూరల్ : తుంగపాడు ఆదర్శ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను కాంప్లెక్స్ హెచ్ఎం మంగళ ప్రారంభించారు. ప్రిన్సిపాల్ సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- నల్లగొండ: నల్లగొండ పట్టణంలోని లిటిల్ ప్లవర్ సీబీఎస్ఈ ఇన్నోవేటివ్ స్కూల్ గురువారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సైన్స్ ఎగ్జిబిట్ తయారు చేసి ప్రదర్శించారు. ప్రిన్సినాల్ శాంతామేరీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీసీలకు ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్


సమావేశంలో మాట్లాడుతున్న లింగంగౌడ్

మిర్యాలగూడ, జనవరి 11: ఎమ్మెల్యే కోటాలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక దానిని బీసీలకు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు గుర్రాల సాకుతో బీసీ వర్గానికి చెందిన చాలా మందికి ఎమ్మెల్యే టికెట్లను కేటాయించలేదన్నారు. ఎమ్మెల్సీ స్థానాల్లోనైనా న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, కుమ్మరికుంట్ల సుధాకర్, రాంబాబుయాదవ్, మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు ఓబన్నకు నివాళి

ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రమేశ్‌గౌడ్, అధికారులు

నల్లగొండ, జనవరి 11: స్వాతంత్ర్య సమర యోధుడు ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం గర్వించదగ్గ విషయమని నల్లగొండ ఇన్‌చార్జి మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేశ్ గౌడ్ అన్నారు. కలెక్టరేట్‌లోని బీసీ కార్పొరేషన్‌లో శుక్రవారం నిర్వహించిన వడ్డె ఓబన్న జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పున్న గణేశ్, పబ్బు సందీప్, బీసీ సంఘం నేతలు కొడుదల యల్లంరాజు, చక్రహరి రామరాజు, నకిరే కంటి కాశయ్య, ఐతగోని జనార్దన్ గౌడ్, దుడుకు లక్ష్మీనారాయణ, మునాస ప్రసన్న కుమార్, గుండు వెంకటేశ్వర్లు, బక్క తట్ల వెంకన్న, గడ్డం దశరథ, కంది సూర్యనారాయణ, నల్ల సోమమల్లయ్య పాల్గొన్నారు.

వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్‌గా రఘుమారెడ్డి

చిట్యాల, జనవరి 11 : వెల్మినేడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడిగా ఏనుగు రఘుమారెడ్డి ఎన్నికయ్యారు. వెల్మినేడు పీఏసీఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షపతిపై ఈ నెల 10న అవిశ్వాస తీర్మానం నెగ్గిన అనంతరం గురువారం నిర్వహించిన సమావేశంలో రఘుమారెడ్డిని ఎన్నుకున్నారు. మొత్తం 13 మంది డైరెక్టర్లకు గాఒకరు మృతి చెందగా అవిశ్వాసాన్ని ఎ దుర్కొన్న మాజీ అధ్యక్షుడు భిక్షపతి హాజరు కాలేదు.మిగిలిన 11 మంది రఘుమారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డీసీఓ కిరణ్‌కుమార్ తెలిపారు. రఘుమారెడ్డిని ఎమ్మెల్యే వేముల వీరేశం అభినందించి, స్వీట్లు తినిపించారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

శాలిగౌరారం, జనవరి 11: గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గుండా శ్రీనివాస్ అన్నారు. నకిరేకల్ మదర్ థెరిస్సా రూరల్ ప్రైమరీ ఐకేర్ సెంటర్ ఆధ్వర్యంలో మండలంలోని గురజాలలో గురువారం నిర్వహించిన కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ రాణి, గ్రామస్తులు గూని మల్లయ్య, యల్మకంటి యాదయ్య, గూని భిక్షం, గూని గంగరాం, పరికెర రమేశ్ ఉన్నారు.

బైక్, ఆటో ఢీ కొని ఇద్దరు దుర్మరణం

నకిరేకల్, జనవరి 11: నకిరేకల్-నల్లగొండ 565వ జాతీయ రహదారిపై తాటికల్ గ్రామశివారులో బుధవారం రాత్రి బైక్ ఆటో ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఎస్ఐ బి. సుధీర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...సూర్యాపేటకు చెందిన ఎ. నవీన్‌కుమార్(30) నల్లగొండలోని ఓ ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేస్తున్నాడు. నల్లగొండ నుంచి సూర్యాపేటకు బైక్‌పై వెళ్తున్నాడు. మహబూబాద్ జిల్లా చిన్న నాగారం గ్రామపంచాయతీ ఇనుగుర్తికి చెందిన బక్కతట్ల చంద్రయ్య(46) తన స్వగ్రామం నుంచి బియ్యం తీసుకుని నల్లగొండలోని తన అన్నయ్య వద్దకు తాటికల్‌పై ఆటోలో వెళ్తున్నాడు. తాటికల్ శివారులో బైకు, ఆటో ఎదురెదురుగా బలంగా ఢీ కొట్టాయి. ప్రమాదంలో బైకుపై వెళ్తున్న నవీన్‌కుమార్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఆటోలో వ్యక్తి చంద్రయ్యకు తీవ్రగాయాలయ్యాయి. వైద్య చికిత్స నిమిత్తం నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. వారి ఇరువురి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాలకు నకిరేకల్ ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నార్కట్‌పల్లి జనవరి 11: మండలకేంద్రంలోని ఇండియన్ బ్యాంకు పక్కన సీసీ రోడ్డు పనులకు జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జడీ చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలో మౌలిక వసతులు, సీసీ రోడ్లు పూర్తి అయ్యాయని తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, బత్తుల ఊషయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ యాదగిరి ఉన్నారు.

ఉపాధి హామీ పనులపై గ్రామ సభ

చిట్యాల, జనవరి 11 : జాతీయ ఉపాధి హామీ పనులపై మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో గురువారం సామాజిక తనిఖీ నిర్వహించారు. ఏప్రిల్1, 2022 నుంచి 31మార్చి, 2023 వరకు మొత్తం 30,59 3,56 రూపాయలు కేటాయించగా కూలీలకు రూ. 28,7 50,86 చెల్లించడంతో పాటు రూ.1,84,270ను మెటీరియల్ పేమెంటుగా చెల్లించినట్లు సంబంధిత అధికారులు వివరించారు. సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో బీఆర్‌పీ ధరావత్ కళ్యాణ్, ఎంపీటీసీ ఫోరం మండలాధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్య, పంచాయతీ కార్యదర్శి సిద్ది వీరసోమయ్య, ఉపసర్పంచ్ లింగయ్య, సత్యనారాయణ, నర్సింహ, వెంకన్న, రమే శ్ పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై ఉన్నతాధికారి విచారణ

చందంపేట, జనవరి 11 : మండలంలోని గుంటిపల్లి గ్రామపంచాయతీకి సంబంధించి నిధుల దుర్వినియోగమయ్యాయని సర్పంచ్ శంకర్‌రావు ఫిర్యాదు మేరకు గురువారం జడ్పీ ఇన్‌చార్జి డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌రెడ్డి విచారణ చేపట్టారు. ఎంపీడీఓ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటిపల్లి గ్రామపంచాయతీకి సంబంధించిన నిధులను మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది దుర్వినియోగం చేశారంటూ సర్పంచ్ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు తెలిపారు. నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తానని పేర్కొన్నారు.

తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేయడంలో 'రాచకొండ' పాత్ర కీలకం

- ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ సంగనభట్ల నరసయ్య

సదస్సులో మాట్లాడుతున్న ప్రముఖ సాహితీ వేత్త నరసయ్య

రామగిరి, జనవరి 11: రాచకొండ సామ్రాజ్యం నేడు శిథిలావస్థకుచేరిందని ఒకప్పుడు సాహితీ సౌరంభం వైభవంగా విలసిల్లిందని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ సంగనభట్ల నరసయ్య అన్నారు. నల్లగొండ టీఎన్‌జీఓ భవనంలో బుధవారం రాత్రి సృజన సాహితీ వేదిక ఆధ్వర్యంలో 'రాచకొండ సామ్రాజ్యం సాహిత్య సేవ' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాసానికి ఆయన ముఖ్య వక్తగా ప్రసంగించారు. రాచకొండ ప్రభువులు గొప్ప పాలకులే గాక కవులుగా సాహిత్యంలో విశిష్టమైన గ్రంథాలను రచించారని గుర్తుచేశారు. శ్రీనాథుడు, పోతన వంటి మహాకవులకు ఆశ్రయమిచ్చి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేయడంలో కీలక భూమిక పోషించిందన్నారు. ప్రముఖ తెలుగు ఉపాధ్యాయులు, యోగా గురువు మాదగోని శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో సృజన సాహితీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్ల సత్తయ్య, పెరుమాళ్ల ఆనంద్, కవులు, రచయితలు బెల్లియాదయ్య, శీలం భద్రయ్య, భూతం ముత్యాలు, బక్కపిచ్చయ్య, బండారు శంకర్, రఘువీర్‌ప్రతాప్, పాల్గొన్నారు.

జల్సాలకు అలవాటుపడి చోరీలు.. ముగ్గురి అరెస్ట్

నకిరేకల్, జనవరి 11 : జల్సాలకు అలవాటు పడి చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను నకిరేకల్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చోరీకి సంబంధించిన వివరాలు టౌన్ సీఐ రాజశేఖర్ వెల్లడించారు. నల్లగొండ మండలం రాములబండకు చెందిన రామకృష్ణ, కట్టంగూర్ మండలం కలిమెర గ్రామానికి చెందిన మేడి విజయ్‌కుమార్, తిప్పర్తి మండలకేంద్రానికి చెందిన గార్లపాటి రాంబాబు వివిధ కేసుల్లో అరెస్టు అయి నల్లగొండ జైలులో పరిచమయ్యారు. ఈ నెల 4 న విడుదల అయ్యారు. ముం దుగా వేసుకున్న ప్లాన్ ప్రకారం 7న నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలోని ఆలకుంట్ల వెంకటేశ్వర్లు ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. మూడు తులాల హారం, చెవి బుట్టలు, వెండి పట్టీలు ఎత్తుకెళ్లి నల్లగొండలోని ముత్తూట్ ఫైనాన్స్‌లో రూ.65 వేలకు తాకట్టు పెట్టారు. వాటిని సమానంగా పంచుకుని జల్సాలు చేశారు. ఈ నెల 10న చందుపట్ల సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు సూర్యాపేట వైపు వెళ్తూ పట్టుబడ్డారు. సంబంధం లేని సమాధానాలు చెప్పుతుండడంతో విచారించగా చోరీ కేసు ఒప్పుకున్నట్లు చెప్పారు. నిందితుల నుంచి యాక్టీవా, 4 సెల్ ఫోన్లు, ఇనుప రాడ్డు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ముగ్గురిని కోర్టులో హాజరుపర్చినట్లు పేర్కొన్నారు. ఈ కేసు నమోదు చేసిన 48 గంటల్లో చేధించిన ఎస్ఐ సుధీర్‌కుమార్, గోపికృష్ణ, కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, మధుకర్ టీంను సీఐ అభినందించారు.

వ్యక్తి ఆత్మహత్య కేసులో నిందితులకు రిమాండ్

మాడ్గులపల్లి, జనవరి 11: వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన నిందితులను గురువారం రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామానికి చెందిన సాధినేని గోవిందరావు(32) వివాహం ఏడాది క్రితం మిర్యాలగూడ ఇందిరమ్మకాలనీకి చెందిన శ్రీవిద్యతో జరిగింది. గోవిందరావు అత్తగారింట్లో ఉంటూ వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. భార్య, అత్తా, మామలు, బావమర్ది తరచూ అతడితో గొడవపడేవారు. గత నెల 28న మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామ శివారులోని పొలంలో పనిచేస్తుండగా భార్య శ్రీవిద్య, మామ యలమంద, అత్త లలిత, బావమర్ది వీరకృష్ణ అక్కడికి వచ్చి గొడవపడ్డారు. తీవ్రంగా దూషించడంతో పాటు కర్రతో అతడిపై దాడి చేశారు. దాంతో తీవ్ర మనస్తాపానికి గురైన గోవిందరావు అక్కడే ఉన్న పురుగుల మందు తాగాడు. చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి అన్న సాధినేని సైదారావు ఫిర్యాదు మేరకు ఎస్ఐ కె. నరేష్ కేసు దర్యాప్తు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE

★ HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

ఉద్యోగ అవకాశము

ప్రముఖ కంపెనీలో ఫుల్ టైం పార్ట్ టైం జాబ్స్ అవకాశం అర్హత 10th to డిగ్రీ & MBA. B.Tec. హౌస్ వైఫ్స్, ఎంప్లాయిస్ (ఎటువంటి ఫీజ్ లేదు) సంప్ర:6281817942.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NLG-

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన - తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా''
తేదీ: 22 జనవరి 2024న మ. 12.30గం. నుండి మ. 3.30 గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	నల్గొండ	xxxxxxxxxxx1344	బొంత చందు	30171	02 డిసెంబర్ 23	8.47	7.62
2	నల్గొండ	xxxxxxxxxxxx4613	మర్రి సోమాలు	145807.86	09 డిసెంబర్ 23	43.28	37.52
3	నల్గొండ	xxxxxxxxxxxxx2101	ఒంటెద్దుల నవీన్ రెడ్డి	84944	28 డిసెంబర్ 23	25.14	23.12
4	మిర్యాలగూడ	xxxxxxxxxxxx9208	పనుగోతు మధు	107683	02 డిసెంబర్ 23	30.2	27.7
5	నకిరేకల్ TG	xxxxxxxxxxx0746	వేముల గోపి	46617.81	26 జూన్ 23	12.1	12.05

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. 12.30 గం. నుండి మ.3.30 గం. మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్